RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :206 | సోమవారం 13 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in




# ఇంటర్‌లో 75.61% మంది పాస్

**ఫస్టియర్‌లో 3.23 లక్షలు.. సెకండియర్‌లో 3.58 లక్షలు**

- సెకండియర్ జనరల్‌లో రికార్డుస్థాయి ఫలితాలు
- ఫస్టియర్ జనరల్‌లో 66.94 శాతం మంది ఉత్తీర్ణత
- ప్రథమ, ద్వితీయంలో మేడ్చల్ జిల్లాకు అగ్రస్థానం
- పాస్‌శాతంలో అమ్మాయిలదే హవా
- మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
- నేటి నుంచి పునఃలెక్కింపు, పునఃపరిశీలనకు దరఖాస్తులు

-2లో

ప్రథమ సంవత్సరంలో 66.94 శాతం మంది పాసయ్యారు. ఒకేషనల్ కోర్సు ఫలితాలను కూడా కలుపుకొంటే ప్రథమ, ద్వితీయ ఇంటర్‌లో వరుసగా 66.20, 70.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్‌లోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఆదివారం ఉదయం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సీజీజీ డైరెక్టర్ జనరల్ రవి గుప్తా ఫలితాలను విడుదల చేశారు.



## బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో
# స్టీరింగ్ కమిటీ

**వారంలోగా పునరుద్ధరణ డిజైన్లు పూర్తవ్వాలి**

**కాళేశ్వరం బ్యారేజీలపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**

-2లో




## 'తెరాస'గా మార్పుపై పార్టీలో
# చర్చిస్తాం

**చంద్రుడిపై మబ్బులు కమ్ముకున్నాయ్.. త్వరలోనే మళ్లీ ప్రకాశించడం ఖాయం**

**సీఎం బావమరిదికి 'అమృత్' టెండర్లు.. బదులుగా భాజపా ఎంపీలకు కాంట్రాక్టులు: కేటీఆర్**

-2లో

"తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని బలంగా కోరుకుంటున్నారు. 'చంద్రుడి'పై మబ్బులు కమ్ముకొని ఉన్నాయి. అవి తొలగి మళ్లీ ప్రకాశించటం ఖాయం. గతంలో మేం తెలియక చేసిన పొరపాట్ల వల్ల ఓడిపోయాం. ఈసారి అలా జరగనివ్వం"

# అమెరికా తప్పులే వారికి బలం!

మెడ్‌ఫోర్డ్: 'శత్రువు తప్పు చేస్తున్నప్పుడు ఎప్పుడూ అడ్డుపడకు' అన్న ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనాపార్టే మాటలను చైనా, రష్యా పూర్తిగా వంటబట్టించుకున్నాయి. ఇరాన్‌కు ఎంత సన్నిహిత దేశాలైనా.. అవి ఈ యుద్ధ సమయంలో సంయమనం కోల్పోలేదు. ఇరాన్‌కు సాయం చేస్తూనే.. యుద్ధంలోకి నేరుగా దిగకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. పశ్చిమాసియాలో అమెరికా వరుసగా చేస్తున్న తప్పిదాల నుంచీ భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా చేసిన నాలుగు తప్పులు ఆ దేశాన్ని అగ్రరాజ్య రేసులో బలహీనపరుస్తున్నాయి.



**అవేంటంటే...**

1 పశ్చిమాసియాలో ప్రాబల్యాన్ని కోల్పోవడం

పశ్చిమాసియాలో తన పలుకుబడిని పెంచుకోవడానికి అమెరికా చాలాకాలమే కష్టపడింది. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో ఈ ప్రాంతంలో రష్యా ప్రభావాన్ని పరిమితం చేసింది. 2020కి వచ్చేసరికి.. తన అగ్రరాజ్య కాంక్షలకు గట్టి ప్రత్యర్థిగా మారిన చైనానూ పశ్చిమాసియాలో నిలువరించింది. ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాలతో కీలక ఆర్థిక, అభివృద్ధి ఒప్పందాలను కుదుర్చుకుంది. అయితే ఇటీవల కాలంలో చైనా, రష్యా వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. సిరియా అంతర్యుద్ధంలో పదవీచ్యుతుడైన బషర్ అసద్‌కు మద్దతిచ్చి ఇరాన్‌కు మాస్కో దగ్గరైంది. 2023లో సౌదీ అరేబియా, ఇరాన్‌ల మధ్య తిరిగి దౌత్యపరమైన సయోధ్యను కుదిర్చి చైనా తన ప్రభావాన్ని చాటుకుంది. గల్ఫ్ ప్రాంతంలో రష్యా, చైనాకు గడ్డుకాలం ఎదురైన సమయంలోనే ఇరాన్ యుద్ధం మొదలైనా.. కాల్పుల విరమణ సమయానికి పశ్చిమాసియా దేశాలకు తనపై ఉన్న విశ్వసనీయతను అమెరికా కోల్పోయింది. దీంతో ఆర్థిక సహకారం కోసం ప్రత్యామ్నాయాలను వెతుక్కోవాల్సిన పరిస్థితి గల్ఫ్ దేశాలకు ఎదురైంది.

**2. మారిన వ్యూహాలు**

ఇరాక్, అఫ్గానిస్థాన్‌లలో అమెరికా చేపట్టిన రెండు విఫల యుద్ధాలతోనూ రష్యా, చైనాకు మేలే జరిగింది. తన ఆస్తులను, వ్యూహాలను అమెరికా మార్చుకుంటున్న సమయంలో పశ్చిమాసియాలో రష్యా, చైనా తమ ప్రభావాన్ని విస్తరించుకునే యత్నం చేశాయి. ముందస్తు సంప్రదింపులు లేకుండానే ఇజ్రాయెల్‌తో కలిసి టెహ్రాన్‌పై యుద్ధానికి దిగడం.. గ్రీన్‌లాండ్‌ను, నాటోను పదేపదే బెదిరించడంతో మిత్ర దేశాలతో అమెరికా సంబంధాలు బీటలు బారుతున్నాయి. ఈ విభేధాలను చైనా, రష్యాలకు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి.

**3. ఆర్థిక పతనం**

యుద్ధ రంగంలోకి దిగడం అమెరికా ప్రయోజనాలను దెబ్బతీసింది. అదే సమయంలో పెరిగిన చమురు ధరలు, అమెరికా ఆంక్షల సడలింపులు.. రష్యా ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చాయి. గత కొన్నేళ్లుగా ఉక్రెయిన్ యుద్ధంతో ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొన్న మాస్కోకు కాసుల వర్షం కురిసింది. హర్మూజ్ మూసివేత చైనాను ఆర్థికంగా దెబ్బతీసినా.. దేశీయ చమురు నిల్వలను పెంచుకోవడం, సౌర, విద్యుత్ బ్యాటరీలు, బొగ్గు వంటి వనరులను వైవిధ్యపరచడం ద్వారా చైనా ఆర్థికపరంగా మెరుగైన స్థితిలో ఉంది.

**4. ట్రంపరితనంతో..**

చర్చలతో తేల్చుకోకుండా.. ట్రంప్ యుద్ధానికి కాలుదువ్వడం, ఇరాన్‌తో యుద్ధం జరిగినంత కాలం మాటలు మార్చడం అమెరికా పరపతిని బలహీనపరిచాయి.

# మహిళా రిజర్వేషన్ల చట్ట అనుబంధ సవరణలకు సహకరించండి

**రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపై నిలవాలి**

**లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు ప్రధాని మోదీ లేఖ**

**16 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు**



**2029 సార్వత్రిక ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో ఆ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ప్రధాని మోదీ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే సమ్మేళనంలో విభిన్న రంగాలకు చెందిన ప్రముఖులను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.**

దిల్లీ: మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలు చేసే సమయం ఆసన్నమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 2029 లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి మహిళా రిజర్వేషన్ల చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లులను ఆమోదించాలని కోరారు. ఈ మేరకు ఆయన వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు లేఖ రాశారు. ఈ సవరణలపై చర్చ జరిపేందుకు ఈ నెల 16 నుంచి 3 రోజులపాటు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశం కానుంది. '2029 నుంచి మహిళా రిజర్వేషన్ల చట్టం అమల్లోకి వస్తే ప్రజాస్వామిక సంస్థలకు కొత్త బలం చేకూరుతుంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అనే అంశం దశాబ్దాలపాటు చర్చలకే పరిమితమైంది. మేం 2023లోనే దీనిపై చట్టం చేశాం. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మా ప్రభుత్వమే ముందడుగు వేసింది. ఇప్పుడు త్వరితగతిన ఆ చట్టాన్ని అమల్లోకి తేవడంపై దృష్టి పెట్టాం. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలి. చరిత్రాత్మక మార్పునకు నాంది పలకాలి' అని లేఖలో మోదీ పిలుపునిచ్చారు. 16 నుంచి జరగనున్న పార్లమెంటు ఉభయ సభల ప్రత్యేక సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలంటూ లోక్‌సభ, రాజ్యసభలోని తమ సభ్యులకు భాజపా ఆదివారం విప్ జారీ చేసింది.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం: భట్టి

హైదరాబాద్: విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీ వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. డిస్కంలను ప్రైవేటు పరం చేస్తారన్న ప్రచారం జరుగుతోందని వారు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. డిస్కంలను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించబోమని, ఈ విషయాన్ని జేఏసీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని, అసత్య ప్రచారాలను ఖండించాలని సూచించారు. విద్యుత్ సంస్థలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉద్యోగుల జేఏసీ, అధికారులపై ఉందని తెలిపారు. ఉద్యోగుల



సమస్యలు, ఇతర అంశాలు విని పరిష్కరించేందుకు సంఘాలకు ప్రతినెల ఒక గంట సమయం ఇచ్చేలా విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులను ఆదేశిస్తామని భట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. సమగ్ర కులగణన జరగాలి

జాతీయస్థాయిలో సమగ్ర కులగణన జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆయన 'క్యాస్ట్ సెన్సస్ డీపెనింగ్ ఆఫ్ సోషల్ జస్టిస్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయస్థాయిలో నిర్వహించే జనగణనలో అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. పుస్తక రచయితలు ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, డాక్టర్ వాహిని పుస్తకం గురించి వివరించారు. పుస్తకావిష్కరణ అనంతరం బీసీ ఉపాధ్యాయులు, వృత్తి నిపుణులు, మేధావులు, విద్యార్థుల జేఏసీ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భట్టి సమావేశమయ్యారు.

# ఇంటర్‌లో 75.61 శాతం మంది పాస్




హైదరాబాద్:రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ పరీక్షల్లో ఈసారి రికార్డుస్థాయి ఫలితాలు వచ్చాయి. ద్వితీయ ఇంటర్ జనరల్‌లో గతంలో ఎన్నడూ లేనంతగా ఏకంగా 75.61 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇది గత ఏడాది కంటే 4.18 శాతం అధికం. ఫస్టియర్ జనరల్‌లో గత సంవత్సరంతో పోల్చుకుంటే స్వల్పంగా ఉత్తీర్ణత పెరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ పరీక్షల్లో పాసైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. తప్పిన వారు చింతించవద్దని, మళ్లీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ అవకాశం ఉందన్నారు. పుస్తకంలో ఉన్నది మాత్రమే కాకుండా బయటి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడమే అసలు నాలెడ్జి అని అభిప్రాయపడ్డారు. యోగితా రాణా మాట్లాడుతూ ఇంటర్ విద్యాశాఖ కృషి వల్ల ఈసారి ప్రభుత్వ కళాశాలల్లో కూడా ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. శ్రీదేవసేన మాట్లాడుతూ సోమవారం దోస్త్ నోటిఫికేషన్ విడుదలవుతుందని, దాని ద్వారా డిగ్రీలో ప్రవేశాలు పొందొచ్చన్నారు. కార్యక్రమంలో ఇంటర్‌బోర్డు పరీక్షల కంట్రోలర్ జయప్రద బాయి, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, వసుంధర, మోహన్, జ్యోత్స్నా రాణి, భీమ్‌సింగ్ పాల్గొన్నారు.

**మేడ్చల్ హవా..**

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం(జనరల్) ఫలితాల్లో మేడ్చల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ జిల్లాలో ఫస్టియర్‌లో 77.31 శాతం, సెకండియర్‌లో 82.73 శాతం మంది పాసయ్యారు. ప్రథమ సంవత్సరంలో 76.38 శాతంతో రంగారెడ్డి, 73.04 శాతంతో భూపాలపల్లి జిల్లాలు రెండు, మూడు స్థానాలను పొందాయి. ద్వితీయ సంవత్సరంలో 82.34 శాతంతో భూపాలపల్లి, 82.16 శాతంతో ఆసిఫాబాద్ జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. రెగ్యులర్‌తోపాటు ఒకేషనల్, ఒకసారి తప్పిన వారిని కూడా కలుపుకొంటే.. ఫస్టియర్‌లో మేడ్చల్(77.02 శాతం), రంగారెడ్డి(75.69 శాతం), జయశంకర్ భూపాలపల్లి 72.19 శాతం ఉత్తీర్ణతతో మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. 48.10 శాతం ఉత్తీర్ణతతో మహబూబాబాద్ చివరి స్థానంలో నిలిచింది. సెకండియర్‌లో 81.95 శాతంతో భూపాలపల్లి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించింది. 81.68 శాతంతో ములుగు, 80.57 శాతంతో ఆసిఫాబాద్ వరుసగా రెండు, మూడు స్థానాలను పొందాయి. 55.68 శాతంతో సిరిసిల్ల చివరి స్థానానికి పరిమితమైంది. అభివృద్ధిలో వెనకబడిన జిల్లాలు ఉత్తీర్ణతలో మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

**ఫస్టియర్‌లో 3.23 లక్షలు.. సెకండియర్‌లో 3.58 లక్షలు**

ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కలిపి మొత్తం 4,89,123 మంది పరీక్షలు రాయగా.. వారిలో 3,23,807 మంది పాసయ్యారు. వారిలో 75, అంతకంటే ఎక్కువ శాతం మార్కులతో పాసైన వారు(ఏ గ్రేడ్) 2,10,380 మంది ఉన్నారు. ఇక 5,07,948 మంది సెకండియర్ పరీక్షలు రాయగా.. వారిలో 3,58,490 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 2,33,299 మంది ఏ గ్రేడ్ సాధించారు.

**మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

తప్పిన విద్యార్థుల కోసం మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈనెల 13 నుంచి 20 వరకు ఆ పరీక్షలు రాసేందుకు, రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్ నుంచి ఫీజు చెల్లించవచ్చన్నారు. రీ కౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, రీ వెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చెల్లించాలి. వాటిని టీజీబీఐఈ వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు. సప్లిమెంటరీ ఫీజు మాత్రం ఆయా కళాశాలల ద్వారా చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో పాసైతే రెగ్యులర్‌గా పాసైనట్లే భావిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 22 నుంచి జరుగుతాయి.



## బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించి మాట్లాడారు. 'పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండుసార్లు సమావేశాలు నిర్వహిస్తుంది. అవసరమైతే నేను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటా. రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ), విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయి. ఈ మూడు బ్యారేజీల్లోనూ సమస్యలు ఒకేవిధంగా ఉన్నాయి. వీటి మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకంగా పరిగణించాలి. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయి. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉంది. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించింది. వారం రోజుల్లో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలి. ఆ తర్వాత వెంటనే వాటిని కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ)నికి పంపించి ఆమోదం తీసుకోవాలి. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలి. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించాలి. బ్యారేజీల వద్ద పరీక్షలు, అధ్యయనాలు చేపడుతున్న పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్(సీడబ్ల్యూపీఆర్ఎస్) సిబ్బంది ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కేంద్ర జల సంఘంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అనుమతులు పొందాలి. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలి. వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలి' అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీలు రమేశ్‌బాబు, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీడబ్ల్యూపీఆర్ఎస్ అదనపు సంచాలకుడు సెల్వాబాలన్, సీఈ శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 'తెరాస'గా మార్పుపై పార్టీలో చర్చిస్తాం




ఆదిలాబాద్: మంచిర్యాల భారాస కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన క్యాతనపల్లి, ఆసిఫాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల సన్మాన సభలో, క్యాతనపల్లిలో మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. "నేను ఆల్‌రౌండర్‌ని. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు పార్టీలో ఏ పనైనా చేస్తా. 2027లో అవసరమైతే పాదయాత్ర చేస్తా. అప్పటివరకు నేను జిమ్‌కు వెళ్లి దానికి సంసిద్ధమవుతాను. మే, జూన్ నెలల్లో పార్టీ సభ్యత్వ నమోదు, కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తాం" అని తెలిపారు. భారాస పేరును మళ్లీ తెరాసగా మారుస్తారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాను కార్యనిర్వాహక అధ్యక్షుడిని మాత్రమేనని, దీనిపై పార్టీలో చర్చించి.. అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు నడుచుకుంటామని చెప్పారు. కవిత ప్రస్తావన రాగా.. "పిల్లలెవరైనా తల్లిదండ్రులను సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు. కానీ ఏడిపించకూడదు" అని కేటీఆర్ పేర్కొన్నారు. భారాసలో జీవన్‌రెడ్డి చేరిక తమకు కలిసివచ్చే అంశమేనని అన్నారు.

**కాంగ్రెస్ భాజపాలది చీకటి దోస్తానా**


కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య చీకటి ఒప్పందం ఉందని.. అవి దొందూదొందేనని కేటీఆర్ ఆరోపించారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి సింగరేణిలో సైట్ విజిటేషన్ సర్టిఫికెట్ (ఎస్‌వీటీ) నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు పనులు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పడం లేదు. పైగా ఆ వ్యక్తికే అమృత్ పథకంలో రూ.వందల కోట్ల కాంట్రాక్టు పనులు అప్పగిస్తోంది. దానికి బదులుగా తెలంగాణలో భాజపా ఎంపీలకు ముఖ్యమంత్రి కాంట్రాక్టు పనులు కట్టబెడుతున్నారు. ఒకరి దోపిడీని ఒకరు బయటపెట్టకుండా కాపాడుకుంటున్నారు. రాహుల్, రేవంత్‌లను ఉద్దేశించి ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేశారని విమర్శించిన ప్రధానమంత్రి మోదీ.. ఇప్పటికీ విచారణ చేయించడం లేదు. కుంభకోణాలతో తెలంగాణ ఏటీఎంగా మారిందని పేర్కొన్న కేంద్ర హోంమంత్రి.. విచారణ జరిపించరు. 2014కి ముందు తెలంగాణలో 24 లక్షల టన్నుల ధాన్యం పండితే, కేసీఆర్ నేతృత్వంలో 1.50 కోట్ల టన్నులు పండించింది. ఈ విషయంలో రాష్ట్రాన్ని పంజాబ్, హరియాణాల కంటే అగ్రస్థానంలో నిలిపేందుకు కాళేశ్వరం కారణం కాదా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సకుటుంబ సపరివారంగా దోపిడీకి తెరలేపారు. మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న ఆయనకు కోటిలో ఎన్ని సున్నాలుంటాయో తెలుసా? తప్పులను ప్రశ్నిస్తే.. గుడ్లు పీకుడు, గోటీలాడుడు అంటూ సీఎం చేసే దూషణలతో ప్రజలు విసిగిపోయారు.

మంచిర్యాల సభలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, దివాకర్‌రావు, బాల్క సుమన్, క్యాతనపల్లి ఛైర్‌పర్సన్ సంధ్యారాణి, కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, కోరుకంటి చందర్

**కేసీఆరే శ్రీరామరక్ష**

సింగరేణిలో కేసీఆర్ ప్రభుత్వం 16 వేల కారుణ్య నియామకాలు చేపట్టింది. దీన్ని స్వాగతించాల్సిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏసీబీ విచారణ చేయిస్తామన్నారు. మాకెలాంటి అభ్యంతరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మెడికల్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయలేదో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాలర్ పట్టి అడగాలి. సింగరేణి గనులపై అగ్గి మండించాలి. రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలంటే కేసీఆరే శ్రీరామరక్ష" అని కేటీఆర్ అన్నారు. సభకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షత వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, కోరుకంటి చందర్, దివాకర్‌రావు, పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జాన్సన్ నాయక్ పాల్గొన్నారు

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !




కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ÷ాజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు.

## మా పోరాటం వల్లనే రైల్వేజోన్ వచ్చింది

**శిక్ష కేసును హైకోర్టులో సవాల్ చేస్తా: గుడివాడ**

విశాఖపట్టణం:అప్పట్లో రైల్వేజోన్ కోసం పోరాటం చేయడం వల్లే ఇప్పుడు విశాఖకు జోన్ వచ్చిందని వైకాపా నాయకుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు.విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ కేటాయించాలని కోరుతూ 2016 ఏప్రిల్‌లో అమర్‌నాథ్ ఆందోళనలు నిర్వహించారు. స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఈ ఘటనపై అప్పట్లో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుడివాడకు ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ.. విశాఖపట్నంలోని రెండో అదనపు ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి వరలక్ష్మి తీర్పు ఇచ్చారు. విచారణ పూర్తవడంతో, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి మాజీ మంత్రికి శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. దిగువ న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై హైకోర్టులో అప్పీలుకు వెళ్తానని అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఇది ప్రజల కోసం చేసిన పోరాటమని అన్నారు.

## న్యాయవాదికి బెదరింపులు

**గాయని మంగ్లీ తదితరులపై కేసు**

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు

మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు.

## నియోజకవర్గానికో మీడియా హౌజ్

**అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన ఎంపి**

అంబాజీపేట: ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మీడియా హౌస్ నిర్మిస్తామని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి అనేక సమస్యల పరిష్కారానికి దిక్సూచి వంటి వారని మీడియా ప్రతినిధులను కొనియాడారు. ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్టు అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ళ సూర్యప్రకాశరావు(బాబ్జి) అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విలేకరులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో సుస్థిర పరిస్థితులకు మీడియా పాత్ర మరింత కీలకమని ఎంపీ గుర్తు చేశారు. మీడియా అక్రెడిటేషన్, రైల్వే పాస్ తదితర సదుపాయాల గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. తన తండ్రి బాలయోగిపై చూపిన అభిమానం, ఆదరణ నాపై కూడా చూపాలని ఈ సందర్భంగా జర్నలిస్టు లను కోరారు. అనంతరం పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, పత్రికా విలే

కరులు సమాంతరంగా పనిచేసినప్పుడే సంఘంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు.తన నియోజకవర్గంలో కొంత మంది విలేకరులు తనపై బురద చ్లలె ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాలను నిర్భయంగా తెలిపే పత్రికలకు, వాస్తవాలను ఎటువంటి పక్షపాతం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాసే జర్నలిస్టులకు సమాజంలో దానంతట అదే గుర్తింపు ఉంటుందని ఎంఎల్ఏ గుర్తు చేశారు. పి.గన్నవరం అక్విడెక్ట్ రిపేర్ల విషయంలో పలు నిందారోపణలు చేస్తూ పలు వార్తలను కొందరు రాయడం తగదన్నారు.

# బిజెపిని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలి

- రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12, మన సాక్షి :**



బిజెపిని బూత్ స్థాయి నుండి పటిష్టం చేయాలని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయి ప్రజలకు అందేలా పని చేసి రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా పని చేయాలని పిలుపు నిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్ 2026 రెండు రోజుల కార్యశాల సమావేశం జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పగడకుల శ్రీనివాస్, ముఖ్య వక్తలు, మున్సిపల్ చైర్మన్ శ్వేతా యాదవ్ , వైస్ ఛైర్మన్ మంజులా జి ఆర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సర్పంచ్, ఉపసర్పంచ్, రాష్ట్ర, జిల్లా, నాయకులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుల్కల్‌లో అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు దగ్ధం..!

- బాధితులకు మాజీ కార్పొరేషన్ ఆర్థిక సహాయం

**అందోలు, ఏప్రిల్ 12, మన సాక్షి:**



పుల్కల్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమై, నిరుపేద కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి.పుల్కల్ లో ప్రమాదవశాత్తు జరిగినా అగ్నిప్రమాదంలో అవుసలి లక్ష్మణ్ చారి, అవుసలి పాండురంగం ఇండ్లు దగ్ధమయ్యాయి.ఈ హృదయవిదారక ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి స్పందించారు. ప్రమాద బాధితులను స్వయంగా పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.?ప్రమాద స్థలాన్ని పరిశీలించిన భిక్షపతి, బాధిత కుటుంబాల దీనస్థితిని చూసి చలించిపోయారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఇరు కుటుంబాలకు ఆయన తక్షణ సహాయం అందించారు. మళ్ళీ సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు, నిత్యావసర సరకులను అందజేశారు. బియ్యం, వంట నూనె, పప్పు ధాన్యాలతో కూడిన కిట్లను స్వయంగా పంపిణీ చేసి వారి ఆకలి తీర్చే ప్రయత్నం చేశారు.?ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యత అని, ప్రమాదంలో నివాసాలను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా స్పందించి ఈ పేద కుటుంబాలకు నష్టపరిహారం అందించి, పక్కా గృహాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ కార్మికులు అండగా 1104 యూనియన్..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 మనసాక్షి :-**



విద్యుత్ ఆర్టిజన్లు గత 5 రోజుల నుండి చేస్తున్న సమ్మెకు ఆదివారం 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ప్రెసిడెంట్ గోవిందరాజు, సర్కిల్ అడిషనల్ సెక్రెటరీ జీ. రవీంద్ర చారి, ఎల్.ఎమ్. అచ్యుత రెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్, శాంతకూమార్ లు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపిఎస్ఈబి రూల్స్ సాధించేవరకు రాష్ట్ర నాయకత్వం 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా నాయకత్వంలో రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఆర్టిజన్ కార్మికుల సమ్మె కు అండగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆర్టిజన్ కార్మికులు ఎవ్వరూ అధైర్య పడవద్దని మీ వెంబడే 1104 యూనియన్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.నిన్న కేటి.పి.ఎస్. లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులపై యాజమాన్యం టర్మినేషన్ నోటీసులు వాట్సాప్ లో పంపించగా,అట్టి కార్మికులకు 1104 యూనియన్ అండగా నిలిచి, ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేసిందని శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ జే.ఏ.సి రాష్ట్ర నాయకుడు రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వినర్ దిల్ దార్. , డివిజన్ చైర్మెన్ నర్సింహులు. కొ ఛైర్మన్ లక్ష్మికాంత్, రమేష్, కన్వీనర్ జైపాల్, శ్రీధర్, ప్రచార కార్యదర్శి జె. వెంకటెష్ , గుండప్పా, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రింటింగ్ ప్రెస్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12, మన సాక్షి :**

జిల్లా కేంద్రంలో గల ప్రింటింగ్ ప్రెస్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం సమావేశమైన ప్రింటింగ్ ప్రెస్ కమిటీ సభ్యులు అధ్యక్షులుగా మాద్గుండి కున్నప్ప, కుమార్ శివ, ప్రధాన కార్యదర్శి గా వారధి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా వెంకటేష్ భండారి, గౌరవ అధ్యక్షుడు గా మురళి భట్టడ్, కోశాధికారి గా సూతరి చంద్రకాంత్, గౌరవ సలహా సభ్యులు గా దిలీప్ సరోదే, సభ్యులుగా సంబరి శ్రీనివాస్, జుట్టు శ్రీనివాస్, మల్లికార్జున్, ఘనశ్యామ్, సామల అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాద్గుండి కున్నప్ప, కుమార్ శివ మాట్లాడుతూ కమిటీ సభ్యులు మా పై ఉంచిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని ప్రతినెల రెండవ ఆదివారం కమిటీ సమావేశం అవుతుందని,ప్రింటింగ్ లో కనీస ధరలను నిర్ణయించామని వాటిని ఎవరు ఉల్లంఘించరాదని కోరారు.

# వీధి నాటకాలను ప్రోత్సహించాలి


**ఆమనగల్లు,ఏప్రిల్ 12,మన సాక్షి:**



వీధి నాటకాల కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ సంఘ సేవకులు ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు.కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ వీధి నాటకానికి ఆయన హాజరై వీక్షించారు.ఈ సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మాట్లాడుతూ అంతరించి పోతున్న వీధి నాటకాలను కాపాడుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీధి నాటకాలను వీక్షిస్తూ వాటిలో ఉన్న సారంశాలను తెలుసు కోవాలని అన్నారు. అనంతరం కళాకారులకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వీర్లపల్లి లక్ష్మయ్య, వీర్లపల్లి శేఖర్,ఎర్రవలి మహేష్,పుట్టల జంగయ్య,గొల్లపల్లి వెంకటేష్,వీర్లపల్లి రోశయ్య, మహేష్, శ్రీను నాయక్, లక్ష్మీపతి,లు పాల్గొన్నారు.

# మంత్రుల సమక్షంలో మార్కెట్ చైర్మన్ శివానందం ప్రమాణ స్వీకారం

**పటాన్చెరు,ఏప్రిల్ 12,మన సాక్షి:**



పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు మార్కెట్ ప్రాంగణంలో ఘనంగా సన్మాన సభ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మార్కెట్ కమిటీ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారిని ఘనంగా సన్మానించారు.నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి శివానందం చైర్మన్‌గా, రాజశేఖర్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా బిక్షపతి, మైపాల్, నాగరాజు, నర్సింలు, బాలరాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్, ఇమ్రాన్, సునీత, హమీద్, సామయ్య, మల్లయ్య, గోపాల్ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత

**కంగ్టి, ఏప్రిల్ 12, మన సాక్షి:**



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి తెలంగాణ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన రికార్డు సృష్టించింది. ఆదివారం ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ మాట్లాడుతూ.. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 17 మంది, ఇంటర్ సెకండియర్ 20 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ పాస్ అయ్యారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బేకరీ ఈశ్వర్ 928(1000) మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచాడు.ఈ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అభినందించారు.

# రేపు క్షేత్ర సంకీర్తన

**జహీరాబాద్, ఏప్రిల్ 12,మన సాక్షి:**

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో క్షేత్ర సంకీర్తనలో భాగంగా ఈ నెల 14న సదాశివపేట లోని శ్రీ గీతా మందిరంలో నిర్వహిస్తున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.సదాశివపేట లోని గీతామందిరం వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు జరుగుతున్న కార్యక్రమాల నేపథ్యంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు క్షేత్ర సంకీర్తన నిర్వహిస్తున్నట్లు వివరించారు. మంగళవారం ఉదయం 11.30 వరకు భక్తులు గీతా మందిరానికి చేరుకోవాలని కోరారు.ప్రతి ఆదివారం సంకీర్తన నిర్వహించడంతో పాటు ప్రతి రెండు నెలలకోసారి క్షేత్ర సంకీర్తన జరుపుకొంటున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్ ఫలితాలలో వాసవి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం



**శంకర్‌పల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**

ఆదివారం విడుదలైన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో శంకర్‌పల్లి వాసవి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం మోగించింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రియాంక రెడ్డి, ప్రిన్సిపాల్ రాంచందర్ మాట్లాడుతూ ఐపిఈ 2026 ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంఎల్ టిలో 500 మార్కులకు గాను సనాబేగం 489, ఎండి. ముస్కాన్ 487, ఎం స్ఫూర్తి 482, సమీనా బేగం 476 మార్కులను సాధించారు.ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను ఏ పూజ 969 ఎంఎల్ టి, సిహెచ్ హర్షిత 968 సిఎస్, రంజాన్ బి 957 ఎమ్ ఎల్ టి, వి జయంతి 941 ఎం ఎల్ టి లలో అత్యధిక మార్కులను సాధించారు. మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరును తెచ్చినటువంటి విద్యార్థిని,విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# 13న జోగిపేటలో మహనీయుల జయంతి సభ

**అందోలు, ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఈనెల 13న జోగిపేట పట్టణంలో నియోజకవర్గ స్థాయి మహనీయుల జయంతి సభను స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల సమన్వయ కర్తలు ఎ. శంకరయ్య, మొగులయ్యలు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మహనీయుల జయంతి సభకు నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిధిలుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, అతిధులుగా అరుణ, నలిగంటి శరత్ హాజరుకానున్నారన్నారు. పార్టీలకు అతీతంగా పాల్గొని సభను జయప్రదం చేయాలన్నారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య, మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మల్లేశం, నాయకులు జోగ్యాల పోచయ్య, సంటన్నోళ్ల సంజీవయ్య. మాల మహానాడు నాయకులు దాసరి దుర్గయ్య. నర్సింలు. దళిత సంఘాల జిల్లా నాయకులు పద్మారావు. అరవిందలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల ప్రభంజనం

**అందోలు, ఏప్రిల్ 12, మన సాక్షి:**



ఇంటర్ ఫలితాలలో జోగిపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు కే కిషోర్ 979/1000, బైపీసీ గ్రూపు నందు పి దీపిక - 966/1000,సి ఈసి గ్రూపు నందు నేహా 972/1000 సాధించి డివిజన్ టాపర్స్ గా నిలిచారు. మరియు మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు మునజ్జా బేగం - 461/470, బైపీసీ గ్రూపు నందు కే ఐశ్వర్య 418/440 మరియు సీఈసి గ్రూప్ నందు కే కృష్ణవేణి - 459/500 మార్కులు సాధించి టౌన్ టాపర్స్ గా నిలిచారు.మంచి పలితాలు సాదించిన విద్యార్థిని విద్యార్థులను ఎస్ ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపల్ బి. నరసింహారెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ చంద్రశేఖర్లు అభినందించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందమైన సిహెచ్ వెంకన్న, ఎన్ మహేష్, మహిపాల్, శ్రీనివాస్, ఉమా, అనురాధ, అర్చన, యేల్లేశం వెంకటేష్ పాల్గొన్నారు.

# 13న శివంపేట్‌లో ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**శివంపేట,ఏప్రిల్ 12,మన సాక్షి:**



మండల కేంద్రమైన శివంపేటలో ఎంపీపీ కార్యాలయంలో ఈనెల 13న ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీపీ కార్యాలయంలో ఈనెల 13న మధ్యాహ్నం రెండు గంటలకు ఆయా గ్రామాల చెందిన ఎస్సీ కార్పొరేషన్ లో దర్గా చేసుకుని లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. చదువుకున్న సర్టిఫికెట్లు అన్నీ తీసుకొని రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సహకారంలో ఎంపీపీ కార్యాలయానికి రావాలని సూచించారు ఈ ఎంపీ ఓ తిరుపతిరెడ్డి. స్వామి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# జగదాంబ దేవాలయ నిర్మాణానికి రూ:60 వేలు విరాళం

**శివంపేట,ఏప్రిల్ 12,మన సాక్షి:**



శివంపేట మండలంలోని భీమ్లా తాండ పంచాయతీలో శ్రీ జగదాంబ సేవలలు మహారాజు ఆలయ నిర్మాణం చేస్తున్న విషయం గిరిజనలు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి తన సొంత డబ్బులు అర్వైవేల రూపాయల లను ఆ జగదాంబ సేవలల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి 60 వేల రూపాయలు విరాళం అందజేశారు హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు భీమ్లా తాండ నిర్వాహకులకు ఎంఈఓ బుచ్చ నాయక్. దుర్గా నాయక్ వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్టు సభ్యులు సూర్య కుమార్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్. హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ కుటుంబానికి ఆ తాండ ప్రజలు గిరిజనులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## ఉచిత కంటి పరీక్షలు..కళ్ళజోళ్ళ పంపిణీ

**నేరేడుచర్ల,ఏప్రిల్ 12,మన సాక్షి:**




నేరేడుచర్ల పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు మరియు కళ్ళజోళ్ళ పంపిణ జరిగినది. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా నేరేడుచర్ల పట్టణవాసులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి లైన్స్ దొండపాటి అప్పి రెడ్డి సారిద్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ జరిగినది ఆపరేషన్ అవసరమైన వారికి సూర్యాపేట తరలించడమైనది ఈ కార్యక్రమంలో లయన్ దొండపాటి అప్పి రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు అధ్యక్షులు, గుండెపు సైదిరెడ్డి, సెక్రెటరీ షేక్ యాసుప్, కోశాధికారి కొప్పుల నాగేశ్వరావు, మరియు సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, బి బాలు ఆరో వార్డు కౌన్సిలర్ రవి నాయక్ పాల్గొనడం జరిగింది.

## పిట్టలగూడెం మైనార్టీ గురుకుల విద్యార్థుల ఘన విజయం

- ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత

**గుర్రంపోడు,ఏప్రిల్ 12, మన సాక్షి :**

గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విద్యాసంస్థకు పేరు తెచ్చారని ప్రిన్సిపాల్ మహ్మద్ పారూక్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరైన 36 మంది విద్యార్థులకు గాను 36 మంది ఉత్తీర్ణత సాధించి కళాశాలకు నూరు శాతం ఫలితాలను అందించారు. ప్రథమ సంవత్సరంలో 38 మందికి గాను 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.





**ప్రతిభ కనబరిచిన విద్యార్థులు:**

ద్వితీయ సంవత్సరం ఎంఈసీ విభాగంలో మామిళ్ల శరత్‌కుమార్ 940 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. సీఈసీ విభాగంలో షేక్ సాజిద్ 839 మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే ప్రథమ సంవత్సరం సీఈసీలో అయిటిపాముల శివచరణ్ 451 మార్కులు, ఎంఈసీలో జీడిమెట్ల సాయికుమార్ 418 మార్కులతో ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ఈ ఘన విజయం పట్ల ప్రిన్సిపాల్ పారూక్ హర్షం వ్యక్తం చేస్తూ, అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థులను అభినందించారు. నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన చదువే ఈ విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు అధైర్యపడవద్దు..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 12, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నాగారం మండలంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి అని విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని ఎస్సై చిరంజీవి అన్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని పరీక్షలో ఒకసారి తప్పితే మరోసారి రాసుకునే అవకాశం ఉంటుందని జీవితం ఒకసారి కోల్పోతే మళ్ళీ తిరిగి రాదని అన్నారు. తొందరపడి విద్యార్థులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను అనుక్షణం గమనించాలని కోరారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం తో తిరిగి సప్లమెంటరీ పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకుల హవా

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,మన సాక్షి :**






ఇంటర్మీడియట్ ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కెఎల్ఎన్ జూనియర్ కళాశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకుల హవా వచ్చింది. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో దీప్తి 994, మహతి 991, ప్రవీణ్ 989, ఇంటర్ సెకండ్ ఇయర్ బైపిసి లో మేఘన 992 మార్కులు, సిరి 985 మార్కులు, సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో బైపీసీలో సిరి 438 మార్కులు, అయాన్ 436 మార్కులు, భార్గవి 432 మార్కులు, చందన 431 మార్కులు, సాయి నాగేంద్ర 429 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో హన్సిక రెడ్డి 466 మార్కులు, శ్రావణి 466 మార్కులు, జాహ్నవి 466 మార్కులు, హిమ వర్షిని 464 మార్కులు, శివమణి 461 మార్కులు, అశ్రఫ్ అలీ 461 మార్కులతో జిల్లాలోని అగ్రగామిగా నిలిచారు. కాగా రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, పి ఎల్ ఎన్ రెడ్డి, హనుమంతరెడ్డిలు అభినందించారు.

## కలగానే అల్లంతోట,రాచూర్ బీటీ రోడ్డు

**వెల్దండ,ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరీక్షణ, ప్రభుత్వాలు మారుతున్న నెరవేరని ప్రజల ఆకాంక్ష. మాటలకే పరిమితమైన రాజకీయ నాయకుల వాగ్దానాలు. కలగాని మిగిలిపోతున్న ఆ ఊరి జనం ఆశ. చిన్న చిన్న తండాలు బిటి రోడ్డుకు నోచుకోగా.. ఈ హైటెక్ యుగంలో కూడా ఇప్పటికీ బ్యూటీ రోడ్డుకు నోచుకోని గ్రామం. ఆ ఊరి జనం దౌర్భాగ్యమా.. వివరాల్లోకి వెళితే వెల్దండ మండల కేంద్రానికి చేరువలో ఉన్న రాచూర్ గ్రామం సుమారు 1500 ఓటరు జనాభా కలిగిన గ్రామ రోడ్లు నేటికీ మట్టి రోడ్డుగానే ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం దుమ్ము, వానకాలం రోడ్డు మొత్తం వరదతో నిండి పాదాచారులు కూడా నడవలేని దుస్థితి , ఓట్ల కోసం రాజకీయ నాయకులు వచ్చి తమను గెలిపిస్తే మీ ఊరుకు రోడ్డు వేస్తాం అనడం తప్ప ఆచరణ కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ఊరి జనం రాజకీయ నాయకులకు తమ ఓట్లు అవసరం తప్ప రోడ్డు అవసరం లేదని బలమైన ఆలోచన మనసులో ఉండిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రాచూర్, అల్లం తోట బావి గ్రామాలకు బీటి రోడ్డు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గడ్డిపల్లి 'మోడల్ స్కూల్, విద్యార్థుల ప్రభంజనం

**గరిడేపల్లి,ఏప్రిల్ 12, మన సాక్షి:**



ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో పి ఎం శ్రీ మోడల్ స్కూల్, గడ్డిపల్లి, గరిడేపల్లి విద్యార్థులు తమ సత్తా చాటారు. పాఠశాల నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బెల్లంకొండ. యామిని (931/1000) మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది తర్వాత స్థానంలో కె. సంజన (882/1000) మార్కులు సాధించింది. రెండవ సంవత్సరం బైపీసీ లో సలిగంటి. లక్ష్మి (858/1000) మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానం లో జె . స్రవంతి (788/1000) నిలిచింది. రెండవ సంవత్సరం సీఈసీ విభాగంలో టీ. మౌనిక (511/1000), మొదటి స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి. లక్ష్మీ ప్రసన్న (327/470) ప్రథమ స్థానం లో నిలువగా, బైపీసీ విభాగంలో ఎస్. సుప్రియ (343/440) మొదటి స్థానం సాధించింది. సీఈసీ విభాగం లో ఎ.కీర్తన (227/500) మొదటి స్థానంలో నిలిచింది. విద్యార్థులు మండల స్థాయిలో మొదటగా నిలిచినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి అభినందనలు తెలియజేశారు.

## కేజీబీవీలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ఘన విజయం

**గుర్రంపోడు, ఏప్రిల్ 12,మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ విద్యా సంవత్సరం నుండే కళాశాలలో నూతనంగా ప్రారంభించిన ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ గ్రూపు విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు. టి. అశ్విని 500 మార్కులకు గాను 458 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా, పి. మౌనిక 456 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంత విద్యార్థినులైనప్పటికీ, కంప్యూటర్ సైన్స్ వంటి సాంకేతిక కోర్సులో అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా కళాశాల స్పెషల్ ఆఫీసర్ డి. విజయశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థినుల క్రమశిక్షణ, అధ్యాపకుల కృషి వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మొదటి ఏడాదిలోనే వంద శాతం ఫలితాలు సాధించడం తమకెంతో గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపక బృందాన్ని స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు

## కోతలు మొదలు..కొనుగోల్లు ఎప్పుడు..!

**వెల్దండ,ఏప్రిల్ 12,మన సాక్షి:**



మండలంలో మొక్కజొన్న కోతలు మొదలై పక్షం రోజులు గడుస్తున్నా.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఎప్పుడు అని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాలో కొనుగోలు కేంద్రాలతో పాటు జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జోగయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, మంగళగిరి సత్యం, యువ నాయకులు పోలే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్న కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,ఏప్రిల్ 12,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలోని మాలేపాడు, వేంపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన చెన్నకేశవ స్వామి తిరుణాలలో గ్రామంలో కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు. ఈపండుగ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ చెన్న కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఆలయ పూజారి వేద మంత్రాలతో ఆశీర్వచనంతో దీవించారు ఆయన మాట్లాడుతూ శ్రీచెన్నకేశవ స్వామి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకుంటున్న కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబు అడ్వాకెట్ చిన్నకృష్ణ మాలే పాడు మురళి శివరావు పెద్దారెడ్డి చిన్న రెడ్డి టిడిపి పార్టీ నాయకులు మహబూబ్ ఖాన్,మల్లెం ప్రకాష్, ప్రభుగౌడ్, బిజెపి నాయకులు శ్రీకాంత్, రమేష్ వినోద్ రాయల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా..!



**రామసముద్రం, ఏప్రిల్ 12,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలోని మాలేపాడు, వేంపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన చెన్నకేశవ స్వామి తిరుణాలలో గ్రామంలో కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు మదనపల్లి ఎమ్మెల్యే షాజాహాన్ బాషా పాల్గొన్నారు. ఈ పండుగ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ చెన్న కేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఆలయ పూజారి వేద మంత్రాలతో ఆశీర్వచనం తో దీవించారు ఆయన మాట్లాడుతూ శ్రీచెన్నకేశవ స్వామి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకుంటున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస్ పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి..!

**కొడంగల్,ఏప్రిల్ 12,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం చెన్నకేశవరెడ్డి ఫంక్షన్ హాల్ లో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస్ , వెడ్స్ మమత వివాహ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వాటికి శ్రీహరి , కొడంగల్ మున్సిపల్ చైర్మన్ మందారం ప్రశాంత్, శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా రూ: 3000 పంపిణీ

**బషీరాబాద్ ఏప్రిల్ 12,మన సాక్షి:**



గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్పూర్ గ్రామంలో ఆడబిడ్డలకు పెళ్ళికానుకగా రూపాయలు 3000 ఆదివారం వార్డ్ మెంబర్ చెంచు మొగులమ్మ కుమార్తె వివాహాకార్యక్రమంలో సర్పంచ్ జై వీర్లాల్ రూపాయలు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధితోపాటు ఆడబిడ్డల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నమని పేర్కొన్నారు. ఇలాంటి పథకాల ద్వారా గ్రామంలో ఆడబిడ్డలకు ప్రోత్సహం లభిస్తుందని గ్రామస్తుల అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్ళికానుకగా 3000 రూపాయలు సర్పంచ్ అందించినందుకు తల్లిదండ్రులు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నగేష్, వెంకటమ్మ లచ్చు నాయక్, మొగులమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు మొగులప్ప శీను, సంజీవ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దుమపానానికి బానిసలుగా మారుతున్న టీనేజ్ యువత..!

**ఆమనగల్లు,ఏప్రిల్ 12 మనసాక్షి**

**టీ పాయింట్ లలో ఏర్పాటు చేసిన స్మోక్ జోన్ లు, నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు**

**రోజురోజుకు మితిమీరుతున్న టీనేజ్ స్మోక్**

**అరికట్టకపోతే యువత జీవితాలు భుగ్గిపాలు**

పట్టణ కేంద్రంలో ప్రతి కిరాణా, జనరల్ స్టోర్ లలో చవకగా దొరికే వస్తువు సిగరెట్ ఇది వయసు పరిమితి లేకుండా ఏ వయసు వారికైనా దుకాణదారులు విక్రయిస్తుంటారు. అయితే అదే అదునుగా టీనేజ్ పిల్లలు దుమ పానానికి అలవాటు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలో నిర్మానుష్య ప్రదేశాలను తావు చూసుకొని రోజురోజుకి దుమపానం అలవాటు వ్యసనంగా మారీ వారి జీవితాలను భుగ్గిపాలు చేసుకుంటున్నారు. కొంతమంది టీనేజ్ యువత పదవ తరగతి ముందు నుండే దుమపానానికి బానిసలుగా అలవాటు చేసుకుంటున్నారు. పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల్లాగ టీ పాయింట్ లు పుట్టుకొచ్చి అందులోనే వారు ధర్జాగా స్మోక్ జోన్ లు అని కొంత బాగాన్ని ఏర్పాటు చేసి యువతకి టీనేజ్ యువతకి సిగరెట్ లు విక్రయిస్తున్నారు. యువత దుమ పానం వాడటం వల్ల వారియొక్క ఆరోగ్యం దెబ్బతిని వారి తల్లి దండ్రులకు తీవ్రమైన గుండె కోతను విధిస్తున్నారు. దుమపానం వాడటం వల్ల కొందరి యువతలో లేలేత వయసులో గుండె కి సంబంధించిన జబ్బులు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే దుమ పానానికి విక్రయించే వారు వారి దగ్గర పొగ గొట్టం కొనుగోలు చేసే వారి వయసు పరిమితిని చూసి విక్రయించే విధంగా కఠిన చట్టాలు తయారు చేయాలని మేధావులు కోరుతున్నారు. అలా చేయడం వల్ల కొంత అయినా టీనేజ్ యువత దుమ పానన్ని వాడకాన్ని అరికట్ట వచ్చని వారు భావిస్తున్నారు. లేకపోతే ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం సిగరెట్ మత్తు కి యువత భానీసలైతే తీవ్ర దృష్పలితాలు ఎదురవుతాయి. ఇకనైనా టీనేజ్ యువతని దుమపానం అనే మహమ్మారి నుండి కాపాడుకునే బాధ్యత మన అందరిది.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం..!

**వేములపల్లి, ఏప్రిల్ 12, మన సాక్షి:**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన శీలం శరణ్య 992/1000,ఎంపీసీ, కత్తుల పావని 980/1000,ఎంపీసీ మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు.



శీలం శరణ్య,992/1000,ఎంపీసీ



కత్తుల పావని,980/1000,ఎంపీసీ

# గోమాతను ఎవరైతే పూజిస్తారో..!

### - ఆ ఇల్లు సిరిసంపదలతో తులతూగుతుంది

**చింతపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**



మనము నివాసముండే ప్రతి ఇంటిలో ఎవరైతే గోమాతను పూజిస్తారో ఆ ఇల్లు సిరి సంపదలతో తులతూగుతుందని ఉపోద్ఘాతకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా మందిరంలో శ్రీకృష్ణ గోకులంలో 8 ఎకరాల సువిశాల స్థలంలో 'గరుకు" ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరై గోషాలో ప్రత్యేక పూజలు నిర్వహించి "గరుకు "స్తంభాలను ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా సాయి సన్నిధిలో స్వామివారికి అభిషేకాలు, వేదమంత్రోచరణలతో ఆలయ ప్రాంగణం వేలాది మంది భక్తులతో కిక్కిరిసింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు, హాజరై 108 గరకు స్తంభాలను ఆవిష్కరింపగా ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణతో మారుమ్రోగింది. ఉదయం 5 గంటల నుండి ప్రారంభమైన ఈ మహోత్సవ కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల వరకు దేవాలయంలో వివిధ కార్యక్రమాలు ఎంత ఉత్సాహంగా ఆలయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఉపోద్ఘాతకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గో సంరక్షణ, గరుకు స్తంభాల విశిష్టత గోతత్వం, అవధూత శ్రీ శిరిడి సాయిబాబా తత్వం తదితర విషయాలపై దివ్య ప్రవచనములను అందజేశారు. గోమాత ఎక్కడైతే పూజింపబడుతుందో ఆ ప్రాంతం ఆ ప్రదేశం



సిరిసంపదలతో తులతూవుతుందని వారు వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరు గోమాతను సంరక్షించడంతోపాటు హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని సూచించారు. చింతపల్లి సాయిబాబా మందిరంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక గోశాలను ఏర్పాటు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో గోమాతను సంరక్షించడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటిధనంజయ, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడక మల్ల శ్రీనివాస్, వేద పండితులు, భక్తులు" గరుకు "స్తంభాల దాతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులు

**తుంగతుర్తి,ఏప్రిల్ 12, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి మహనీయుల జయంతి జ్ఞాన పాదయాత్రను ప్రారంభించిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఈ యాత్ర,ముఖ్య వారు బోధించిన విలువలను ప్రజల్లోకి తీసుకుని చైతన్యం చేయడం యువత, సామాజిక, బాధ్యత ,స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం విలువలను పెంపొందించడం అంటరానితనం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం తీసుకురావడం మహనీయుల ఆశయ సిద్ధాంతాల కోసం మహనీయుల ఆశయాలను సాధిద్దాం బంగారు భవిష్యత్తును నిర్మిద్దామని శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌతమి కాలేజీ విద్యార్థులు

**నల్లగొండ ఏప్రిల్ 12, మన సాక్షి:**



B. KAVERI
I - MPC (468)

ఆదివారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో పట్టణంలోని గౌతమి కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు వన్నెతెచ్చారు,ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే సుదీక్ష 468 కే హాసిని 468 బుర్రి కావేరి 468 జుహా నూరిన్ 467 నలహిదా తన్వీర్ 467 కే హరిన 467 ఎం ప్రసన్న 467 పి రమ్య 467 డి ప్రవళిక 467 ఏ వర్షా 467 ఎం శివాని 467 యశ్వంత్ రెడ్డి 467 బైపిసి విభాగంలో ఆర్ జ్యోతిక 438 డి రేష్మ దేవి 437 ప్రసన్న 437 గాయత్రి 437 కె హనీషా 437 ఏ స్పందన 437 ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీపీ లో కె అనూష 992 పి శ్రీ చరణ్ 992 ఎన్ తేజస్విని 991 కే అనుష్క 991 డి స్పందన 991 అర్జున్ 91 పవన్ కుమార్ రెడ్డి 991 ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో వి ప్రణవిక 993 992 సుమమా చీరన్ 992 కే సాత్విక 992 కే దీక్షిత 992 ఎస్ నికిత 992 ఎస్ సతీష్ కుమార్ 991 వంటి వరుస మార్కులతో గౌతమీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి చెల్లా వెంకటరమణ కొమ్మిడి రఘుపాల్ రెడ్డి పుట్టా వెంకటరమణారెడ్డిలో అభినందించారు.

# మండుటెండలకు చల్లని చిట్కాలు..!

### - వేసవి వచ్చేసింది ఎండలు దంచుతున్నాయి

**తుంగతుర్తి,ఏప్రిల్ 12, మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో ఉష్ణోగ్రత పెరిగి బాగా ఎండలు కొడుతూ వేడి పెరగడంతో తట్టుకోలేని స్థితిలో వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్త పడాల్సిందే లేనియెడల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరగడంతో పగటి వేళల్లో ఆరు బయటకు వెళ్లడం క్షేమం కానీ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎండల దాటి ఎలా ఉన్నా అనివార్య పరిస్థితిలో ఉద్యోగులు కార్మికులు సహా రకరకాల వృత్తుల్లోని వారు నడివేసవి మధ్యాహ్న వేళల్లో కూడా ఆరు బయటకు వెళ్లక తప్పని పరిస్థితులు ఉంటున్నాయి.వేసవి తీవ్రత నేరుగా ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది వేసవిలో వడదెబ్బ బారిన పడటం దాహార్తి తట్టుకోలేక వీధుల్లో అపరిశుభ్ర పరిసరాల్లో దొరికే చేరుకు రసం పండ్ల రసాలు వంటివి తాగడం వల్ల జీర్ణకోశ సమస్యల బారిన పడటం ఎండ దాటికి చర్మం కమిలిపోయే విధంగా పరిస్థితులు ఉంటున్నాయి. వేసవిలో ఎండల దాటికి తోడు రకరకాల ఆరోగ్య సమస్యలు కూడా జనాలను బాధిస్తుంది వేసవిలో ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ సోకడం శరీరమంతా చెమటకాయలు పుట్టుకొచ్చి చర్మం మంట పెట్టడం విపరీతమైన చెమటల వలన ఒంట్లోనే నీరంతా బయటకు పోయి డిహైడ్రేషన్ ఏర్పడటం వేడి వాతావరణం అలసట నిరసం చర్మంపై ర్యాష్ దురదలు ఇన్ఫెక్షన్లు పెరగడం కనులు పొడిబారి ఎర్రబడటం కనులకు ఇన్ఫెక్షన్లు ఏర్పడడం ఎండ వేడి నుండి తీరడానికి ఈత కులంలోకి దిగితే వాటిలో నీరు కాలుష్యం వల్ల చెవులకు ఇన్ఫెక్షన్ సోకడం కుబ్బసం రోగులకు సమస్య తీవ్రం కావడం రకరకాల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రావడం నీటి కాలుష్యం ఆహార కాలుష్యం వలన రకరకాల జీర్ణకోశ సమస్యలు కలవడం వంటి సమస్యలు భావిస్తాయి తగిన ముందు జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ సమస్యలను చాలావరకు నివారించుకోవచ్చు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న ఒకవేళ ఈ సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ప్రాథమిక చికిత్స చేయడం అవసరమైతే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం మంచిది.

**వడదెబ్బ బారిన పడొద్దు:**

వేసవిలో ఎండ వేడి వల్ల కలిగే సమస్యలు తీవ్రమైన దదెబ్బ పొగడ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటిన ప్రాంతాల్లో వడదెబ్బ సూపే అవకాశం చాలా ఎక్కువగా ఉంటాయి తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ఒక్కోసారి వడదెబ్బ ప్రాణంతకంగా మారే అవకాశం ఉన్నది తీవ్రమైన ఎండతో ఎక్కువసేపు ఉండటం తగినంత నీరు తాకపోవడం ధారాళంగా గాలి సోకని ప్రవేశాలు ఉండటం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మితిమీరిన శారీరక శ్రమ చేయడం వలన వడదెబ్బ సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వడదెబ్బ కలిగినప్పుడు తీవ్రమైన జ్వరం రావచ్చు తలనొప్పి తల తిరగడం విపరీతమైన నిశ్శత్వ అలసట చర్మం పొడిబారిపోవడం గుండె వేగంగా కొట్టుకోవడం వాంతులు కావడం లేదా మలబద్ధకం ఏర్పడడం గందరగోళానికి లోనవ్వడం వంటి లక్షణాలు కలిగిస్తాయి కావున వేసవిలో జాగ్రత్తలు తీసుకొని ఎండకు వెళ్లకుండా శరీరాన్ని కాపాడుకోవడం మంచి పరిణామం.

## బైండ్ల కులం పెద్ద మనిషిగా పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నిక



**వేములపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**

వేములపల్లి మండలం సలు కునూరు గ్రామానికి చెందిన కందుకూరి పురుషోత్తం తండ్రి జగన్నాథం బైండ్ల కుల పెద్దమనిషిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వేములపల్లి మండలం సలుకు నూరు గ్రామంలో కుల పెద్ద మనుషుల సమావేశంలో కందుకూరి పురుషోత్తం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరి పురుషోత్తం మాట్లాడుతూ బైండ్ల కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగించే బైండ్ల వారు గ్రామ దేవతల పండుగలు చేస్తూ గ్రామాలలో బొడ్రాయి మైసమ్మ మారెమ్మ ఎల్లమ్మ గ్రామ దేవతలను పూజించే కులానికి చెందిన బైండ్ల వారికి తగిన గుర్తింపు లభించలేదని ప్రస్తుత ప్రభుత్వంలో బైండ్ల వారిని ప్రత్యేకంగా గుర్తించి సంక్షేమ పథకాలలో తగిన అవకాశాలు కల్పించాలని అన్నారు.గ్రామాలలో బైండ్ల కులం వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి వారికి కావలసిన పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి సుదర్శన్ 5వ వార్డ్ మెంబర్ కందుకూరి వీటీ,వల్లపు దాసు రమేష్, కారంపూడి శ్రీనివాస్,వేణు,శ్యామ్, లక్ష్మి నారాయణ, శ్రవణ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆర్ఎంపి శ్రీనివాస్, కే శ్రీను జగదీష్,శ్రీకాంత్, భాను చందర్ భూపాల్, మంజునాథ్, ప్రేమ్ కుమార్, పడిసిరి మధుసూదన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్లో రోబోటిక్

## మోకాలు కీలుమార్పిడి చికిత్స ప్రారంభం

**కరీంనగర్ ఏప్రిల్ 12,మన సాక్షి :**



ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా రోబోటిక్ మోకాలు కీలుమార్పిడి చికిత్సను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెనే హాస్పిటల్ లో బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. రెనే హాస్పిటల్లో వాలిస్ కంపెనీకి చెందిన సుమారు ఐదు కోట్ల విలువ చేసే అత్యాధునిక రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా 15 మంది ఉచిత కీలు మార్పిడికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కె .టి.ఆర్. మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలను జిల్లా కేంద్రాల్లో కూడా అందుబాటులోకి తెచ్చిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామిని మరియు డా.రజనీ ప్రియదర్శిని లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తల్లి తండులైన కీర్తి శేషులు బంగారి లక్ష్మి మరియు మైసయ్య పేరుపై ప్రతి సంవత్సరం సుమారు యాభై లక్షల రూపాయల విలువగల సర్జరీలను తను మరియు తన సతీమణి డా.రజని ప్రియదర్శిని గారించితంగా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు పొన్నం అనిల్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రఘువీర్ సింగ్, మాజీ మున్సిపల్ మేయర్ రవీందర్ సింగ్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవి వర్మ, కరీంనగర్ కార్పొరేటర్లు సరిల్ల రాజ కుమారి ప్రసాద్, సోమిడి వేణు, బండారి వేణు, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, పీస్ కమిటీ మెంబర్ అబ్దుల్ గఫార్ లయన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి నర్సింగ రావు, లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్, సురేందర్, కరీంనగర్ ఐఎంఏ ప్రెసిడెంట్ డా.ఆకుల శైలజ, సెక్రటరీ డా.మహేష్ బాబు, తానా ప్రెసిడెంట్ డా.అనమల్ల నరేష్, సెక్రటరీ డా.వంశీధర్ రెడ్డి , రెనే హాస్పిటల్ వైద్యులు డా.నిఖిల్ లక్ష్మణ్, డా.కృష్ణా రెడ్డి, డా.సంధానం, డా. తులసీరాం, డా.శ్రీనివాస్, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో వాలిస్ కంపెనీ ప్రతినిధులు భాస్కర్, సంతోష్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది మరియు పేషెంట్లు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**నేరేడుచర్ల,ఏప్రిల్ 12,మన సాక్షి:**




నేరేడుచర్ల పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు మరియు కళ్ళజోళ్ళ పంపిణ జరిగినది. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా నేరేడుచర్ల పట్టణవాసులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి లైన్స్ దొండపాటి అప్పి రెడ్డి సారిద్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ జరిగినది ఆపరేషన్ అవసరమైన వారికి సూర్యాపేట తరలించడమైనది. ఈ కార్యక్రమంలో లయన్ దొండపాటి అప్పి రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు అధ్యక్షులు, గుండెపు సైదిరెడ్డి, సెక్రెటరీ షేక్ యాసుప్, కోశాధికారి కొప్పుల నాగేశ్వరావు, మరియు సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, బి బాలు ఆరో వార్డు కౌన్సిలర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికానికి చదువు అడ్డు కాదు..!

**అనంతగిరి,ఏప్రిల్ 12,మన సాక్షి:**



అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ షరీఫ్ కుమార్తె షేక్ నౌషీన్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటింది. ఖమ్మంలో ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఆమె 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి అందరి ప్రశంసలను అందుకుంది. తండ్రి కష్టాన్ని అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కృషితో ముందుకు సాగిన నౌషీన్ ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె పట్టుదల,శ్రమకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశిస్తున్నారు.

## ఎయిర్టెల్ సిగ్నల్ రాక వినియోగదారులు ఇబ్బందులు

**శివంపేట,ఏప్రిల్ 12,మన సాక్షి:**



శివంపేట మండలంలోని చండీ గ్రామంలో గత ఆరు నెలల నుండి ఎయిర్టెల్ సిగ్నల్ రాక నాన్న ఇబ్బందులు పడుతున్న ఎయిర్టెల్ కంపెనీ వారు స్పందించడం లేదని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్టెల్ సిగ్నల్ రాక నాన్న ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఎయిర్టెల్ కంపెనీ వాళ్ళు గ్రామంలో ఎయిర్టెల్ సిగ్నల్ రాక ఇబ్బంది పడుతున్న వెంటనే సమాచారం పరిష్కరించాలని ఎయిర్టెల్ కంపెనీ యజమానానికి వారు విజ్ఞప్తి చేశారు.ఎయిర్టెల్ సిగ్నల్ సరిగా రాక సిగ్నల్ లను వాడడం జరుగుతుందని ఈ సందర్భంగా వేరే కంపెనీ సిగ్నలను వాడడం జరుగుతుందని చెప్పారు. ఎయిర్టెల్ కంపెనీవారు సిగ్నల్ ఎయిర్టెల్ సిగ్నల్ వచ్చేటట్టు చూడాలని కంపెనీ యాజమాన్యానికి వారు కోరుతున్నారు.

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12 మనసాక్షి :-**



ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగల మని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల విజయభేరీ..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 12, మన సాక్షి :**

ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కోపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడమే కాకుండా మంచి ఉత్తీర్ణత శాతంతో ఉత్తీర్ణులు కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ ఒక ప్రకటనలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఫిరోజ్ అంజుమ్ అనే విద్యార్థిని 992 మార్కులు, నమ్రత 991 మార్కులు, వై. గాయత్రి 990, బైపిసి విభాగంలో సాయి వైష్ణవి 994 మార్కులు, జోయా సహీన్ 980, ఎం ఇ సి విభాగంలో సాయి సింధు 989, వర్ష 981, ఉమ్మే సల్మా 969, సి ఇ సి విభాగం లో కె అక్షర 963, సృజన 957 సాధించారు.అదే విధంగా ప్రథమ సంవత్సరములో ఎంపీసీ విభాగంలో అస్మా టాబస్సుమ్470 కి గాను 466 మార్కులు,మౌనిక 464, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను సారా ఉమైసా బతుల్ 436 మార్కులు, నందీశ్వరి ఫరహనాజ్, అఫీయా ఆఫషన్ లు 434 మార్కులు, ఎం ఇ సి విభాగం లో 500 మార్కులు గాను సాహితీ ప్రియ 489, ఉష అశ్విని 485, మిస్కిన్ గౌతమి 484సి ఇ సి విభాగం లో 500 మార్కులు గాను సాయి కార్తీక్ రెడ్డి 440,గణేష్ 427సాధించారు.

## అంబేద్కర్ జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

**నాచారం,ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ తెలిపారు. వేడుకలకు సంబంధించిన పోస్టర్ను ఆయన బీఎస్పీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14న సాయంత్రం ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్లో నిర్వహించే అంబేద్కర్ జయంతి సభకు బహుజన మేధావులు, బహుజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు మింద్రాల నర్సింగరావు, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## 27న గో ఆరాధన ఉద్యమం

**జహీరాబాద్, ఏప్రిల్ 12,మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలలో భారతీయ సంస్కృతి ,రాజ్యాంగానసారంగా అహింసా మార్గంలో భారతీయ గో అంశ రక్షణ కోసం ఈ నెల 27న భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో విజ్ఞాపన పత్రాల ఉద్యమం నిర్వహించ నున్నట్లు ఆదిశక్తి మాత సురభి జాతీయ అధ్యక్షుడు నందిబాబా ( నీలమణి వృషభదేవ్ ) శిష్య బృందం పేర్కొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక పంచముఖి హనుమాన్ ఆలయంలో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సనాతన సాంప్రదాయ పరంపరలో గల ఆచార్యులు,సంత్ పురుషులు, గో భక్తులు, గో వంశీకులు ఈఉద్యమంలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా దేశంలో గో హత్య నివారణ, గోవును ఆరాధ్యనీయ దేశ దేవతగా, గో పరిరక్షణ తోపాటు మంత్రిత్వ శాఖను సైతం ఏర్పాటు చేయాల్సిందిగా వత్తిడి తెస్తూ అన్ని మండల తహసీల్దార్ లకు విజ్ఞాపన పత్రాలు ఈ నెల 27న అందజేస్తామని, ఇది దేశ వ్యాప్తంగా అదే రోజు జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి సంతకాలతో కూడిన పత్రాలను సిద్ధం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించే వరకు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, అయితే ఈ నెల 27 న భగవత్ కీర్తనలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి విజ్ఞాపన పత్రాలు సమర్పిస్తున్నందున ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయదుంధుభి

**కరీంనగర్ ఏప్రిల్ 12,మన సాక్షి :**



బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన 2026 ప్రథమ మరియు ద్వితీయ ఫలితాల్లో కరీంనగర్ లోని శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు.బుదవారం శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి ఖచ్చితమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టినట్లు పేర్కొన్నారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి నందు 995 (బి. శశికుమార్, కె. మైత్రి, యు. చారు హాసిని) 994 (యం. సాత్విక, శ్రీ. శ్రీనిత్య, డి. ప్రవల్లిక) 990 కి పైగా (20 మంది విద్యార్థులు) బై.పి.సి నందు 994( బి. లహరి, ఓ. కి పైగా (18 విద్యార్థులకు), యం.ఇ.సి నందు 974 పి పల్లవి రాజయ్య. సి.ఐ.సి నందు 984 అంజలి కిలేరి మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు బి. ప్రశాంత్ గౌడ్ 468, 467(జి. అక్షర, ఇ. అక్షయ, కె. గిఫ్టి, యం. కళ్యాణి), 466 (10 మంది విద్యార్థులు), 461 కు పైగా (44 మంది విద్యార్థులు) బి.పి.సి నందు 438 (డి. మేఘన, ఎ. సిద్దార్) 437-(డి. మనోజ్ఞ) 437-(డి. మనోజ్ఞ ఈజ్ఞ), 43 లిఖిత గుప్త- 494, సి.ఇ.సి నందు సి.హెచ్. శివాత్మిక రెడ్డి 490 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ, మోహన్రావు, డైరెక్టర్ ఎజియం శ్రీనివాస్ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఉన్నారు.

## కన్నుల పండువగా సీతారామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**రామసముద్రం,ఏప్రిల్ 12, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా వర్ధిల్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు.వీరబల్లె మండలం, మట్లి గ్రామం, నాయునివారి పల్లె నందు పర్యటిస్తూ నూతన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు గ్రామీణ సంస్కృతిని సాంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని జగన్ మోహన్ రాజు వడ్డించారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజు అలయ నిర్వాహకులు గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏపీ మోడల్ ప్రవేశ పరీక్ష..!

**రామసముద్రం, ఏప్రిల్ 12, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష(ఎంట్రన్స్ )ఆదివారం ప్రశాంతంగా జరిగింది . మొత్తం విద్యార్థులు 154 మందిలో 150 హాజరై 4గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని ఎం ఈ వో ఆంజనేయులు, ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.పరీక్ష కేంద్రం వద్ద వైద్యశిబిరాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, విద్యార్థులకు, ఇన్విజిలెటర్లకు, సిబ్బందికి సౌకర్యాలు కల్పించారు.

ఎం ఈ ఓ 2ఆంజనేయులు మోడల్ పాఠశాలను తనికీ చేశారు.ఎస్సై హృషి కేశవ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జి. మోహన్ 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగింది.

## మసీద్ బండలో హిందూ సమ్మేళనం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**



మసీద్ బండ గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ప్రముఖ తెలుగు కవి, శతావధాని మాడుగుల నాగఫణి శర్మ,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హిందూ ధర్మం కేవలం మతం కాదు, అది ఒక జీవన విధానం. పాశ్చాత్య సంస్కృతిలో పడి మన మూలాలను మర్చిపోకూడదు. రామాయణ,భారతాల్లోని విలువలను తర్వాతి తరానికి అందించాలి.మనం ధర్మాన్ని రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది. హిందూ ధర్మ వైభవాన్ని పునరుద్ధరించడమే బీజేపీ లక్ష్యం. అయోధ్య రామమందిరం హిందూ ఆత్మగౌరవానికి చిహ్నం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజాన్ని విడదీసే కుట్రలను తిప్పికొట్టాలి. కులమతాలకు అతీతంగా హిందువులందరూ ధర్మ సైనికుల్లా ఏకం కావాలి.దేశం బాగుండాలన్నా, ధర్మం నిలబడాలన్నా హిందూ సమాజ ఐక్యత అవసరమనివారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బల్దా అశోక్, పురుషోత్తం, ప్రసాద్, సందీప్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితర హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట స్మశాన వాటిక నూతన కమిటీకి సన్మానం

**నాచారం,ఏప్రిల్ 12,మన సాక్షి:**



నాచారం డివిజన్ ఎర్రకుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీకి అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కార్తీక్, కోశాధికారిగా కొమ్మగాళ్ల కౌశిక్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సాయిజన్ శేఖర్ శాలువాలతో సత్కరించారు. ఎర్రగుంట హిందూ స్మశాన వాటికను వైకుంఠధామం చేయడానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. ఇప్పటికే కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్ , లోపల సిమెంట్ రోడ్లు వేయించడం జరిగిందని అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా మరో 50 లక్షల రూపాయలతో స్నానాల గదులు మరియు కొత్త బర్నింగ్ ప్లాట్ఫారం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందెల మనోజ్, సందీప్, బొడ్డు శివ, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 135వ జయంతోత్సవాలలో రక్తదాన శిబిరం



**పటాన్చెరు, ఏప్రిల్ 12,మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతోత్సవాలు మరియు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు తుడుం రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేరకు జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ సందర్భంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంఘం సభ్యులు డప్పు శ్రీనివాస్, తుడుం రాజు, తునికి సుధాకర్, ఎంటికే బాలేష్, దామెర నరేష్, కొత్తపల్లి రమేష్, తుంకి రాజు, తుడుమ రాజు, ఎంటిక లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ లు సాధించిన వ్యాలివోక్ కళాశాల

**నాచారం,ఏప్రిల్ 12,మన సాక్షి:**




హైదరాబాద్ హబ్సిగూడ లోని వ్యాలివోక్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి సిద్ధాంత 470 మార్కులకుగాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. మొదటి సంవత్సరం బైపిసి పద్మ శ్రేణి 440గాను 438 మార్కులు సాధించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్లు వంశీధర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, పూర్ణ లు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాల తరహాలో చక్కని బోధన చేయడం వల్లనే ఈ ఫలితాలు రావడం జరిగిందన్నారు. ఐఐటీ, నీట్ తరహా పరీక్షలు రాయడానికి అన్ని విధాల విద్యార్థులను సంసిద్ధులను చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులందరినీ అధ్యాపక బృందం సన్మానించి అభినందించారు.

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.





పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే







మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.
ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.











# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..

అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, ఫైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.
మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి ఫైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..









స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పోగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.
యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.
కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.
చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..



గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.
గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.
గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.
యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.
క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.








# పిల్లల జుట్టు తెల్లబడిందా..?











వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.
ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.
నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.
ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.
కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..




మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.
మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..
షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, డయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.
కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హెూల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.









# చలివేంద్రం ప్రారంభం



**గరిడేపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**

గ్రామం లో కెనరా బ్యాంకు దగ్గర కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో. తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన వేసవి చలివేంద్రం ప్రారంభించడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీను, ముఖ్యఅతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రంను ప్రారంభించడం జరిగింది. కమిటీ సభ్యుల చేతుల మీదుగా మంచినీళ్లు అందజేసి దాహార్తిని తీర్చుకొని . చల్లటి వాటర్ తో పాటు లెమన్ జ్యూస్ పంపిణీ చేశారు కమిటీ సభ్యుడు కొప్పునూరి మురళి సొంత ఖర్చులతో నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలుఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని, వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని, ఉపయోగకరమైనదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకట రమణారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగశేఖర్, కమిటీ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగయ్య, కమిటీ మహిళా ప్రెసిడెంట్ అనంత్ ప్రమీల, వార్డు నెంబర్ అమరవరపు నాగయ్య, కమిటీ వైస్ ప్రెసిడెంట్ లు బాలెన వెంకటకృష్ణ,పోతురాజు పెద చంద్రయ్య, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్,కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కొప్పునూరి మురళి, మీసాల వెంకటేశ్ ఏ ఈ ఓ , రువ్వ నరసయ్య – లావణ్య, మీసాల ముత్తయ్య,మాజీ సర్పంచ్ జమ్ము మగత నాయక్, ఉమ్మడి కృష్ణారెడ్డి, మూలగుండ్ల వీరారెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, మీసాల సైదులు, పున్న రాములు, కామల్ల శ్రీకాంత్ అమరవరపు నాగేష్, లింగయ్య, అనిల్ గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**చింతపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో 108 గరుకు స్తంభాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ సాయిబాబా అనుగ్రహం పొందాలి అని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల యాదయ్య, ఎండి కాలేద్, ఎల్లంకి చందు, ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపర్తిలో ఏకలవ్య విగ్ర ఆవిష్కరణ

**తుంగతుర్తి,ఏప్రిల్ 12, మన సాక్షి:**



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో ఆదివారం ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకలవ్య విగ్ర ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ హాజరై ఏకలవ్య విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు ఏకలవ్య మహాభారతంలోని అత్యున్నత గురుభక్తికి అంకూలిత దీక్షకు ప్రతీక అని అన్నారు. నిషాద తెగకు చెందిన వారు అని, ఏకలవ్య గురువు ద్రోణాచార్యుని మట్టి విగ్రహాన్ని ప్రతిష్టిశీచి స్వయంకృషితో అర్జునుడికి సమనమైన విలువిద్యను అభ్యసించాడని గురుదక్షిణగా తన కుడిచేతి బొటనవేలను అడిగినప్పుడు సందేహించకుండా సమర్పించి త్యాగనిరతికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాడని అన్నారు.. ఎరుకల వారి సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. చట్టసభలో ఎరుకలి కులవృత్తులను గురించి వివరించి వారి సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సోమన్న సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న, ఉపసర్పంచ్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జనార్ధన్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఏకలవ్య యూత్ సభ్యులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## శ్రీవేదాంత జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నల్లగొండ,ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఇంటర్ ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలోఏం దివ్యా 993, బి .మీనాక్షి 981, సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో ఎం రేణుక 980,టి. వైష్ణవి 977, ఇంటర్ ధర్మ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి. క్రాంతి శ్రీ 465, ఎం .శివాని 464, పి. ప్రణీత 461, ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో కే .నవ్య 430, డి .నమీ నిరూపమా నా 427 మార్కులు సాధించారు అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ తోట శ్రీనివాసరావు ఆధ్యాత్మిక బృందం రఘు సైదులు కృష్ణ రాంబాబు రామలింగయ్య సన్మానించారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి విచ్చేసిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పటాన్ చెరులో మార్కెట్ కమిటి సన్మాన సభ

**పటాన్చెరు, ఏప్రిల్ 12,మన సాక్షి :**



పటాన్ చెరు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పటాన్ చెరు మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సన్మాన సభకు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి తో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు నూతన వ్యవసాయ కమిటీ చైర్మన్ శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్ మరియు కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని మరోసారి రుజువైందన్నారు. తన సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని మోసం చేసి తిరిగి వెళ్ళాడని విమర్శించారు. నియోజకవర్గ సిఎస్ఆర్ నిధులపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే గత పన్నెండు సంవత్సరాలలో జరిగిన నిధుల గోల్ మాల్ పై సమాధానం చెప్పాలన్నారు. పన్నెండేండ్లుగా జరిగిన సిఎస్సార్ నిధుల అవకతవకలపై విచారణ జరపాలని మంత్రి వివేక్ కు విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికై సహకరించాలని కోరారు, ఈ సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు జాతీయ రహదారి నుండి లక్డారం- బ్యాతోల్, బ్యాతోల్ -రుద్రారం, తదితర రహదారుల దుస్థితి పై మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి అన్ని రహదారులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాట సుధా, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ ఫలితాల్లో 88 శాతం ఉత్తీర్ణత

**కంగ్టి, ఏప్రిల్ 12,మన సాక్షి :**



ఇవాళ వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రమైన కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 88 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ సెకండియర్ బైపీసీలో భాగ్యవతి 865(1000) మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచారు. బీపీసీలో సిద్దేశ్వరి 848 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసిలో సూరజ్ 470 మార్కులకు 422 సాధించి టాపర్ గా నిలిచాడు, బీపీసీలో అశ్విని 440 మార్కులకు 390 సాధించిందన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు విరాళం



**వెల్దండ,ఏప్రిల్ 12,మన సాక్షి:**

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పకాడి సురేష్ తన వంతు సహాయంగా రూ.5 వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. అదే విధంగా.. గ్రామానికి చెందిన కొమ్ము మల్లయ్య రూ. 2 వేల రూపాయలు విరాళం ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడాల వెంకటేష్, కొమ్ము రవి, పకాడి అంజయ్య, పకాడి పరమేశ్వర్, పకాడి అల్లాజి, పకాడి.వినోద్ కుమార్,పకాడి సురేష్,పకాడి రామాంజనేయులు, కొమ్ము శ్రీశాంత్, కట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి ప్రభంజనం..!

**నల్లగొండ,ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఆదివారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో పట్టణంలోని ప్రగతి కాలేజీ ప్రభంజనం సృష్టించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పిచన్విత 994 ఎం శ్రీవల్లి 994 ఎం శ్రీ సాయి తులసి 993 ఎం శృతి 993 ఎస్ దుర్గాభవాని 993 ఎస్ మునిదీప్ 993 బి రవిత్రనేని 993 బి కాంచన 993 ఇదేవిధంగా 26 మంది విద్యార్థులు 991 మార్కులు 30 మంది విద్యార్థులు 990 మార్కులు సాధించారు బైపిసి విభాగంలో శివాని 993 ఎం అక్షిత 991 సాధించారు అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీ సీబీ భాగంలో 470 మార్కులకు గాను సిహెచ్ హరీష్ 468 ఎం చరన్ 468 ఆర్ శృతి 468 పి శ్రీనిధి 428 బి చరణ్ 468 ఈ గీతిక 468 ఎం కీర్తి 468 మేఘన 468 స్నేహ 468 తేజశ్రీ 468 భవాని 468 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిచారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి డైరెక్టర్లు నరేందర్ బాబు శశిధర్ రావు చందా శ్రీనివాస్ పైల రమేష్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

## రాజీవ్ నగర్‌లో వైభవంగా బొడ్రాయి పండుగ?



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12,మన సాక్షి:**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తిలో బొడ్రాయి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బస్తి వాసుల ఆహ్వానం మేరకు డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ వేడుకల్లో పాల్గొని, నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. దేవాలయాలు భక్తికి, ఐక్యతకు ప్రతీకలని, సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యతని ఆంజనేయులు సాగర్ పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంచి, సమాజాన్ని బలోపేతం చేస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారుపి.లక్ష్మయ్య సాగర్, నాయకులు అల్లకుంట తిరుపతయ్య, గోలుసుల నర్సింహ, నర్రా సాయులు,పి. పాండు, యాదయ్య, వెంకటేశ్వర్లు, దశరథ్, రాజు, జోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం



**వెల్దండ,ఏప్రిల్ 12,మన సాక్షి :**

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారధన్ మహరాజ్ కు చల్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు కోరారు. మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన మల్లేష్ మహారాజ్, మాన్విక మహారాణి దంపతుల పెళ్లికి హాజరైన సందర్భంగా విశారదన్ మహారాజ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈనెల ఏప్రిల్ చివరి వారంలో జరుగు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆహ్వానించిన వెంటనే ఆయన స్పందించి త్వరలో సమావేశ తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వంకేశ్వరం రమేష్ మరియు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు పడాల వెంకటేష్, కొమ్ము రవి, పకాడి రామాంజనేయులు, పకాడి గోవర్ధన్, పకాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎంపిక

**నల్లగొండ, ఏప్రిల్ 12,మన సాక్షి:**



ఎస్సీ ఎస్టీ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఆదివారం స్థానిక రెంసీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఐదవ వార్షికోత్సవ సమావేశంలో ఘనంగా జరుపుకున్నారు,జిల్లా అధ్యక్షులుగా స్వర్ణలత సెక్రటరీగా గూగుల్ శంకర్ నాయక్, కోశాధికారిగా కే మారయాలను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు మహనీయుల జయంతి కార్యక్రమం సందర్భంగా మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. చలపతిగిరి కొడంగల్ యాదయ్య. గోవర్ధన్. నల్గొండ పరిధిలో పోస్ట్మాస్టర్ లు అంకులయ్య. తోడేటి వీర స్వామి ప్రసాద్. అరుణ కుమారి సుదర్శన్.. నాగేష్. గ్రామీణ తపాలా ఉద్యోగుల నాయకులు బెల్లం రామస్వామి రామస్వామి వెంకటయ్య యాదయ్య లక్ష్మీనరసింహ. కే కవిత తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.